363)సాళంగనాట/అఠాణ

ప॥ ఏమని పొగడుదు నిట్టి నీగుణము । యీమహిమకు బ్రతి యితరులు గలరా ॥

చ॥ నిండెను జగముల నీప్రతాపములు । చెండిన బాణునిచేతులతో ।
కొండలంతలై కుప్పలువడియెను । వండదరగు రావణతలలు ॥

చ॥ పూడెనుజలధులు పొరి గోపించిన । తోడ బ్రహ్మాండము తూటాయ ।
చూడ బాతాళము చొచ్చె బలీంద్రుడు । కూడిన కౌరవకులములు నడగె ॥

చ॥ యెత్తితివి జగము లీరేడు నొకపరి । యిత్తల నభయం బిచ్చితివి ।

**********************************************************************************************************************************



**********************************************************************************************************************************

హత్తిన శ్రీవేంకటాధిప నీకృప । నిత్తెమాయ నీనిజదాసులకు ॥